# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–3 తేదిః 2.9.2014.

వచ్చే నెలలో హైదరాబాద్‌లో జరిగే అంతర్జాతీయ మెట్రో నగరాల ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని, ప్రతినిధులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. వచ్చేనెల 7 నుండి 10వ తేది వరకు హైదరాబాద్‌లో జరిగే అంతర్జాతీయ మేయర్లు, కమీషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, నగర పాలన రంగంలో నిష్ణాతుల సదస్సు ఏర్పాట్లను ముఖ్యమంత్రి సచివాలయంలో మంగళవారం సమీక్షించారు. మెట్రో పోలీస్ సెక్రటరి జనరల్ అలియన్ లిసాక్స్ (Alian Lesaux) , మేనేజర్ ఆగ్నేస్ బికర్ట్ (Agnes Bickart) ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. మెట్రో పోలీస్ సదస్సు విజయవంతం చేయడం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో ప్రభుత్వ సలహాదారు బివి.పాపారావు, జిహెచ్‌ఎంసి కమీషనర్ సోమేష్ కుమార్, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఎస్‌కె.జోషి, జిహెచ్‌ఎంసి స్పెషల్ కమీషనర్ బాబు అహ్మద్, సిఎంఒ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

వచ్చేనెలలో జరిగే సదస్సులో 2000 మంది ప్రతినిధులు 60 దేశాల నుండి హాజరవుతారని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఇప్పటికే 43 దేశాలకు చెందిన 566 మంది ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. సదస్సుకు హాజరయ్యే వారందరికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు నగర పరిపాలన విషయంలో అనుభవాలను పరస్పరం పంచుకుంటారు. పరిపాలనా రంగంలో అనుభవజ్ఞులైన స్పీకర్లు ప్రతినిధులనుద్దేశించి ప్రసంగిస్తారు. పెరుగుతున్న నగరీకరణ వల్ల తలెత్తుతున్న సమస్యలు – అధిగమించాల్సిన పద్దతులపై చర్చిస్తారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం